# మీరు దేవుని స్వరము వినగలరు
## (YOU CAN HEAR GOD'S VOCIE)

నేను పరుపుపై వాలాను, కాని నిద్రపోలేక పోయాను. "ఎందుకంటే ఈ రాత్రి నేను చనిపోతే పరలోకం చేరడానికి సిద్ధంగా లేను" అను ఆలోచన నా మనస్సులో మెదులుతూనే ఉంది. ఈ ఆలోచనను నేను జయించలేకపోయినందున నేను పైకి లేచి మెట్ల క్రిందికి దిగి కూడికకు వెళ్ళిన నా తల్లిదండ్రులు వచ్చేవరకు ఎదురుచూసాను. వారు వచ్చినప్పుడు నేను రక్షింపబడాలి అని వారితో చెప్పాను. వారు నన్ను దైవ సేవకుని ఇంటికి తీసుకొని వెళ్ళారు. అక్కడ దైవసేవకుడు నాకు రక్షణ ప్రణాళికను వివరించి పాపియొక్క ప్రార్ధనలో నన్ను నడిపాడు. నేను యేసుక్రీస్తును నా ప్రభువు గాను, రక్షకునిగాను నా హృదయంలో అంగీకరించినప్పుడు నా వయస్సు 15 సం॥లు.

ఆయన రాజ్యములోనికి రమ్మని దేవుని స్వరము నాతో మాట్లాడుట ఆరాత్రే నేను విన్నాను. యాదృచ్ఛికమైన ఆలోచనగా దేవుని స్వరము నా మెదడులోనికి వచ్చింది.

మతములలో క్రైస్తవ్యం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఎందుకంటే ప్రస్తుతం మొదలుకొని నిత్యత్వము కొరకు సృష్టికర్తతో సంబంధాన్ని క్రైస్తత్వం మాత్రమే అందిస్తుంది. "దేవుని తెలుసుకొనుటయే నిత్యజీవం" (యోహా 17:3). "నా గొఱ్ఱెలు నా స్వరం వినును" (యోహా 10:27) అని యేసు ఇక్కడ మనకు వాగ్దానం చేయుచున్నాడు.

**దేవుని స్వరము అను నిధిని మనం తెరచుటకు హబక్కూకు 2:1,2లో 4 సాధారణ తాళపు చెవులు ఇవ్వబడ్డాయి**

**మొదటి తాళపు చెవి: యాదృచ్ఛికమైన ఆలోచనలు దేవుని స్వరము నీ హృదయంలో యాదృచ్ఛికమైన ఆలోచనలో ప్రవహిస్తూ, ప్రతిధ్వని చేస్తుంది.**

దేవుడు తనతో మాట్లాడు శబ్దము హబక్కూకుకు తెలుసు (హబ 2:2) ఏలియా ఈ శబ్దమును నిమ్మళమైన మెల్లని స్వరము అని చెప్పాడు (1రాజు 19:12) నేను అన్ని వేళల లోలోపల వినబడే స్వరమును విన్నాను. కొన్నిసార్లు దేవుడు అలా మాట్లాడుతాడు. దేవుని స్వరము యాదృచ్ఛికమైన ఆలోచనలాగా, ప్రవహించే ఆలోచనలాగా వచ్చుట వాడుకగా నేను కనుగొన్నాను.

ఉదాహరణకు, నీవు వాహనం నడిపే సమయంలో ఎవరిగురించైనా ప్రార్ధన చేయమనే ఆలోచన నీకు ఎప్పుడు కలుగలేదా? అది దేవుడు నీకు చెబుతున్నట్లు నీవు నమ్మలేదా? అప్పుడు దేవుని స్వరము ఏ శబ్దంలో ఉంది? నీ మనస్సులో కలిగింది వినబడే స్వరమా? లేక యాదృచ్ఛికమైన ఆలోచనా?

ఆత్మలో సమాచారాన్ని యాదృచ్ఛికమైన ఆలోచనలుగా మనము గమనిస్తాము. గుర్తులు, దర్శనములు వాక్యం ద్వారా అనేక మార్గాలలో దీనిని నిర్ధారణ చేస్తుంది. ఉదా॥కు దేవుడు ప్రజల భారమును మన హృదయాలపై ఉంచినప్పుడు విజ్ఞాపన అనే అర్ధమునిచ్చే "పాగా" హెబ్రూపదము అనుకోకుండా మనలను ఎదుర్కొంటుంది లేక మన మనస్సును విభజిస్తుంది. దేవుడు ఈ తలంపులతో మన హృదయాన్ని ఎదుర్కొనప్పుడు మనం ఏమి విచారణ చేయకుండా అంగీకరిస్తాము.

కాబట్టి నీవు దేవుని స్వరం వినాలనుకున్నపుడు యాదృచ్ఛికమైన ఆలోచనలతో లేక ప్రవహించే ఆలోచనలతో నీవు ఎదుర్కొనబడతావు. సాతాను ఆలోచనలు కూడా యాదృచ్ఛికంగానే ఉంటాయి. అందువలన ప్రతి ఆలోచనను మనం లోబరచుకోవాలని ఆజ్ఞాపించబడ్డాము. (2కొరి 10:5) మనమందరము కూడా యాదృచ్ఛికమైన చెడు తలంపులు కలిగియుండే అనుభవంలో ఉన్నాము అని నేను నమ్ముతున్నాను. మన ప్రార్ధనలోను, ఆరాధనలో కూడా ఇవి మనపై దాడి చేస్తుంటాయి. కాబట్టి విశ్లేషించే ఆలోచనలు నావి, యాదృచ్ఛికంగా వచ్చే మంచి ఆలోచనలు పరిశుద్ధాత్మవి, మరియు యాదృచ్ఛికంగా చెడు తలంపులు దురాత్మవి అని నేను నిర్ధారించాను.

- **దేవుని ఆలోచనలు** వాక్యముతోను ఆయన నామములతోను కూడి ఉంటాయి. ఆదరణ కర్త, ఆలోచన కర్త, బోధకుడు, జీవమునిచ్చువాడు, స్వస్థపరచువాడు మరియు విమోచించువాడు, ఆయన ఆలోచనలు చక్కదిద్దుతాయి, హెచ్చరిస్తాయి, ఆదరిస్తాయి. అవి పవిత్రములు, శాంతియుతములు, సున్నితములు, అర్ధవంతములు కనికరముతో నిండినవి మంచి ఫలములు మరియు చంచలత్వం లేనివి. (యాకో 3:17)
- **సాతాను ఆలోచనలు** అతనికి వున్న పేర్లతో నిండి ఉంటాయి. నిందించువాడు, ప్రతివాది చంపడానికి వచ్చే దొంగ, దోచుకొనువారు మరియు నాశనం చేయువాడు అతని ఆలోచనలు ఖండించేవి, నిరాశకు గురి చేసేవి, తిరస్కరించేవి, భయపెట్టేవి, అనుమానం కలిగించేవి, అవిశ్వాసం కలిగించేవి మరియు సాధారణంగా లోభత్వంతో వుంటాయి. సాతాను ఆలోచనలు వ్యసనంతోను స్వార్ధపూరితమైన కోరికలతోను వుంటాయి. (యాకో 3:14,15).

**రెండవ తాళపు చెవి: దేవుని ఆలోచనలు గ్రహించుటకు నీవు నిమ్మళముగా ఉండుము.**

"నేను నా కావలి స్థలములో నిలిచియుందును" హబక్కూకు చెప్పాడు 2:1 దేవుని నిమ్మళమైన లోలోపలి యాదృచ్ఛికమైన ఆలోచనను తెలిసికొనుటకు హబక్కూకు నిమ్మళమైన ప్రదేశమునకు వెళ్ళి ఆయన సొంత ఆలోచనలను, ఉద్రేకములను నిలుపు చేయవలసి వచ్చింది. కీర్త 62:5. మన హృదయములను దేవుని ఎదుట మౌనముగా ఉండుటకు ప్రోత్సహిస్తుంది. మన శరీరములకు మన మనస్సులకు నిమ్మళంగా ఉంచినప్పుడు మనం ఒక్కొక్కరము మన ఆత్మలలో లోతైన గ్రహింపు అనుభవిస్తాము. మనం నిమ్మళంగా ఉండకపోయినట్లైతే మన ఆలోచనలు మాత్రమే తెలుసుకుంటాం. దేవుని ప్రేమించే ఒక నిమ్మళమైన పాట మనం నిలకడగా ఉండుటకు ఒక ప్రభావితమైన మార్గం (2రాజులు 3:15) నేను ఆరాధించిన తరువాత లోలోపల నేను నిశ్శబ్దమౌతాను. యాదృచ్ఛికమైన ఆ ధార కోసం నా హృదయమును నేను తెరుచుకుంటాను. నేను చేయుటకు మర్చిపోయిన ఆలోచనలు వస్తే అవి తరువాత చేయుటకు వ్రాసుకుంటాను. అయోగ్యమైన, అపరాధమైన ఆలోచన వస్తే వాటి గురించి పూర్తిగా పశ్చాత్తాపపడతాను. గొఱ్ఱెపిల్ల యొక్క పవిత్రపు రక్తాన్ని స్వీకరిస్తాను, ఆయన నీతి వస్త్రాన్ని ధరిస్తాను దేవుని యెదుట కళంకము లేని వానిగా నన్ను నేను చూసుకుంటాను. (యెష 61:10; కొలస్సీ 1:22)

**<u>స్పష్టమైన దృష్టి పవిత్ర ధారను అందిస్తుంది:</u>** దేవుని పవిత్రమైన వాక్యమును పొందుటకు నేను నిశ్శబ్దంగా ఉండునప్పుడు నా హృదయ దృష్టి సరియైన రీతిలో ఉండుట చాలా ముఖ్యము. ఎందువలనంటే ఒకని యెదుట కనిపించే దృశ్యము ద్వారా సాధారణంగా ఆలోచనలు వస్తూవుంటాయి. నేను యేసువైపు నా కనులు ఉంచితే నాకు సాధారణంగా వచ్చే ఆలోచనలు పవిత్రములు మరియు అవి యేసు నుండి వస్తాయి. కాని నా హృదయవాంఛపై నా మనస్సు ఉంచితే, ఆ వాంఛను బట్టే నా సాధారణ ఆలోచన ప్రవాహం చేయబడుతుంది. పవిద్ర ధార కలిగియుంచుటకు నన్ను నేను నిమ్మళపరచుకొని జాగ్రత్తగా నా దృషి యేసువైపు ఉంచాలి (హెబ్రీ 12:2) మరలా నిమ్మళంగా రాజును ఆరాధించుట, మరియు నిశ్శబ్దం వాతావరణం ద్వారా పొందుట దీనిని సంపూర్తి చేస్తుంది. యేసు చెప్పిన విధముగా నా ప్రార్ధన సమయాన్ని ప్రారంభించడం అవశ్యకం". పరలోకమందున్న మా తండ్రి, నీ నామం పరిశుద్ధ పరచబడును గాక!" మన కన్నులెత్తి మన తండ్రి వైపు చూస్తూ మన ప్రార్ధన ప్రారంభించాలని యేసు చెప్పాడు. మన సమస్యలతో మన ప్రార్ధన ప్రారంభించం. ఆయనవైపు చూస్తూ మన ప్రార్ధన ప్రారంభిస్తాం.

**మూడవ తాళపు చెవి: యేసుపై నేత్రాలు నిలిపి దర్శనం పొందుటకు అడగాలి**

నేను నా కావలి స్థలమందు కనిపెట్టుకొని యుందును (హబ 2:1,2) హబక్కూకు నిజముగా తాను ప్రార్ధించిన దర్శనం కొరకు చూస్తున్నాడు. నేను విశ్వసించిన నాటినుండి బైబిల్‌ను నమ్మమని నాకు బోధిస్తుంది. నేను కూడా అదే నిర్ణయించుకున్నాను. నా హృదయ నేత్రములను ఆత్మీయమైన లోకం వైపు ఉంచుచు నేను ఆ దర్శనం పొందగలను.

**<u>రాజైన దావీదు చేసినట్లు చేయుట:</u> రాజైన దావీదు వలె మన హృదయ నేత్రాలను ఉపయోగించి ఒక సరియైన మార్గము:**

“దావీదు ఆయనను గూర్చి ఇట్లనెను – **“నేనెల్లప్పుడు నా యెదుట ప్రభువును చూచుచున్నాను”** ఆయన నా కుడి పార్శ్వమున నున్నాడు గనుక నేను కదల్చబడను” (అ.కా. 2:25) ఇది దావీదు యొక్క నిర్ణయమేనని ఈ కీర్తన మనకు స్పష్టం చేస్తుంది. ఇది మానవాతీతమైన దర్శనము కాదు. యెహోవా నిరంతరం తన ముందు ఉన్నాడు. ఆయన నా కుడి పార్శ్వమున ఉన్నాడు కనుక నేను కదల్చబడను (కీర్త 16:8) నేను దేవుని అలా ఉంచాను (వాస్తవంగా, నేను ఉంచాను) ఎందుకంటే యెహోవా తనతో ఎల్లప్పుడు ఉన్నాడని దావీదుకు తెలుసు కాబట్టి. ఆయన తన హృదయ నేత్రాలను ఈ సత్యముపై నిలిపి తన జీవితకాలంలో నిశ్చయత కలిగియున్నాడు. ఇది తన విశ్వాసాన్ని బలపరుస్తుందని తెలుసుకోవడం.

“ఒక దృశ్యము 1000 పదముల విలువ” అని మేము చెబుతున్నాం. ఎందుకనగా దృశ్యము హృదయము యొక్క భాషగా నేను నమ్ముచున్నాను. యేసు తాను బోధించినప్పుడు అనేక దృశ్యాలను ఉపయోగించినాడు (మత్త 13:34). నా హృదయపు కన్నులను వెలిగింపబడుటచే పౌలువలె నేను ఈ ప్రార్థనను జతచేయుచున్నాను. (ఎఫెసీ 1:17,18) అప్పుడు నేను పరిశుద్ధాత్ముని ప్రవాహం కొరకు సరిచేయబడతాను మరియు ఆ సన్నివేశాన్ని సజీవంగా ఆయన తీసుకొని వచ్చాను. నేను దైవీకమైన దర్శనంలోనికి అడుగు పెట్ట గలుగునట్లు నేను కనుగొనగలను.

ఇది ఒక అద్భుతం, సాధారణమైన మరియు చిన్న బిడ్డ వంటిది. ఇది మనకు అవసరమే. ఎందుకనగా మనము చిన్నబిడ్డల వంటివారమైతేని దేవుని రాజ్యములో ప్రవేశిస్తాము. ఆదికాండం నుండి ప్రకటన గ్రంధము వరకు దేవుడు కలలను దర్శనాలకు ఇచ్చాడు. మరియు ఆయన ప్రత్యేకంగా కూడా చెప్పాడు. అంత్య దినములలో నా ఆత్మను కుమ్మరించెదను కనుక మనము కలలను దర్శనములు చూస్తాము” (అ.కా. 2:1-4,17)

**ఒక జీవన విధానము:** దేవునితో ఒక సన్నిహితమైన, సమర్ధవంతమైన జీవితాన్ని కలిగియుండే విధానాన్ని యేసు ప్రదర్శించాడు. “తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు. తండ్రి చెప్పినది తాను వినినట్లుగానే (యోహా 5:19,20,30) ఏమి అద్భుతమైన జీవనమార్గం.

**నాల్గవ తాళపు చెవి: దినచర్య, మీ ప్రార్థనలకు దేవుడనుగ్రహించు జవాబులను వ్రాయడం, ఇది దేవుని స్వరమును వినగలిగే స్వేచ్ఛనిస్తుంది.**

దేవుడు దర్శనమును వ్రాయుమని హబక్కుకు చెప్పాడు (హబ 2:2) ఇది ఒక వ్యక్తికి సంబంధించిన ఆజ్ఞ కాదు. చాలామంచి చేసిన వ్యక్తిగత ప్రార్థనలకు దేవునియొక్క జవాబులు లేఖనములలో వ్రాయబడిన అనేక ఉదాహరణలు. (ఉదా. కీర్తనలు, అనేక ప్రవక్తల పుస్తకాలు, ప్రకటన)

నేను ఈ ప్రక్రియను “రెండు విధానాల దినచర్యలుగా పిలుస్తాను. నేను స్పష్టంగా తెలుసుకున్న దేవుని అంతర్గత మరియు యాదృచ్ఛికమైన ప్రవాహం కోసం అద్భుతమైన ఉత్ప్రేరకంగాను గుర్తించాను. ఎందుకంటే నేను చాలాకాలంగా విశ్వాసంతో వ్రాయగలిగాను. ఇది సాధారణంగా దేవుని నమ్మడం వలనే. నేను నమ్మిన దానిని ఎరుగుదును మరియు నేను పరీక్షించి పొందాను. ఏది ఏమైనప్పటికి పరీక్షించడం సందేహస్వరం మరియు సందేహం దైవిక సంభాషణలను నిలుపు చేస్తుంది. కాబట్టి నేను పొందుతున్నప్పుడు వాటిని నేను పరీక్షించాలని అనుకొనుట లేదు. (హెబ్రీ 11:6) దినచర్యతో, విశ్వాసంలో నేను పొందగలను, ఆ ప్రవాహం ముగిసినప్పుడు నేను దానిని జాగ్రత్తగా పరీక్షించి తెలుసుకోవడం. ఇది దేవుని వాక్యముతో సరిపోల్చదగినది (1థెస్స 5:21)

**అనుమానాలను తొలగించడం:** అనుమానం మొదట నిన్ను అడ్డగించవచ్చు. దానిని దూరంగా త్రోసివేయాలి. దేవుని వాక్యానుసారమైన దర్శనాలను నీరు వ్రాసుకొనునట్లు చేయాలని బైబిలు ఉద్దేశం. దేవుడు ఉన్నాడు. ఆయన తన పిల్లలతో మాట్లాడును. బైబిల్ ప్రకారం సాతాను నిరంతరం ఈ విధమైన సందేహాలను చెబుతూ ఉంటాడు. “దేవుడు నిజముగా నీతో చెప్పెనా?” (ఆది 3:1)

**విశ్రాంతిని తెలుసుకొనుట:** మన శ్రమలను విడిచి ఆయన విశ్రాంతికి వచ్చినప్పుడు దేవుడు తన ప్రవాహంను ఇచ్చును. (హెబ్రీ 4:10) మీరు సౌకర్యవంతంగా కూర్చొని మీ కలము మరియు కాగితం (కంప్యూటర్ లేక ఐపాడ్) తీసుకొని, చిరునవ్వుతో దేవునివైపు దృష్టి నిలిపి ఆయన ముఖమును చూస్తు, ప్రభువును స్తుతిస్తూ, ఆరాధిస్తూ "శుభోదయం ప్రభువా! నేను నిన్ను ప్రేమించుచున్నాను. నాతో మీరేమి చెప్పాలనుకుంటున్నారు?" అని చెప్పి తరువాత నిశ్శబ్దంగా ఉండి, యేసువైపు తేరిచూస్తూ ఉన్నట్లైతే నీవు అకస్మాత్తుగా మంచి ఆలోచన కలిగియుంటావు. సందేహమేమీ లేదు. చక్కగా దానిని వ్రాయుము. తరువాత నీ దినచర్యలో నీవు దానిని చదివినయెడల నీవు ఆశీర్వదింపబడి, అద్భుతమైన విషయాలు తెలుసుకొని నిజముగా నీవు దేవునితో సంభాషించగలుతావు.

**ప్రకాశవంతమైన లేఖనము ద్వారా నీవు దేవుని స్వరము వినుట:** బైబిల్ ద్వారా దేవుని తెలిసికొనుట ఒక ముఖ్యమైన సంఘటన. వ్రాయబడిన దేవుని వాక్యమును తెలిసికొనుటకు విధేయత చూపుటకు స్థిరమైన నిర్ణయం కలిగియుండండి. మనం లేఖనములను ధ్యానించుటకు ఆజ్ఞాపించబడినాము. (యెహో 1:8) మనం లేఖనములను బట్టి ప్రార్థించినపుడు వచనాలు మన కళ్ళ మధ్యలోనికి లేచినట్లుగా వచ్చుటను మనం గమనించగలుగుతాం. ఇది దేవుడు మనతో మాట్లాడే మరొక శక్తివంతమైన మార్గం.

**ఆధ్యాత్మిక సలహాదారులను వినియోగించుకొనుట:** మీరు ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక సలహాదారునితో సంబంధం కలిగియుండుట మీ ఆత్మీయ ఎదుగుదలకు, భద్రతకు చాలా ప్రాముఖ్యమైనది. మీ యొక్క అన్ని దశలలో, దినచర్యలలో, మీరు కార్యములు చేయకయున్నా వారి సలహాలను పాటించుట మంచిది. ఇద్దరు ముగ్గురు సాక్ష్యం నోటిమాట వలన అది స్థిరపరచబడును అని బైబిల్ చెపుతుంది. (2కొరి 13:1)మరల అనేకమంది ఆలోచనకర్తలుండుట మేలని (సామె 15:22). కాబట్టి మీరు సాత్వీకంలో నడుచుకొనుచు, మీ ఆత్మీయ సలహాదారుల సలహాలను తీసికొని నడచుట మేలు. ఈ దశను మీరు వదిలివేయ కూడదు.

**ఈ నాలుగు తాళపు చెవుల పని (నిలుచుట, చూచుట, వినుట, వ్రాయుట) ఇవి సరియైన పనిని జరిగించును.**

# <u>బైబిలు ధ్యానములో ఏడు మెట్లు</u>

## (Seven Steps in Biblical Meditation)

"ఈ ధర్మశాస్త్ర గ్రంధమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దాని వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్త పడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు" (యెహో 1:8)

**<u>1) వ్రాయుట:</u>** ప్రతిదినము ధ్యానించుటకు, జ్ఞాపకముంచుకొనుటకు నేను వచనమును కాగితంపై గాని లేక అట్టముక్కపై గాని నా చేతితో వ్రాసికొని దాచిపెట్టుకొందును. నా దినచర్యలో ఈ వచనమును వ్రాసుకొందును (పలుక గలిగినట్లు వ్రాయగలను, ముద్రించగలిగినట్లు)

**<u>2) మౌనం వహించుట:</u>** యేసు ప్రభువు నాతో ఉన్నట్లు దృష్టించుచు నా ముఖముపై చిరునవ్వు కలిగి (అ.కార్య. 2:25) భాషలతో ప్రార్ధించుచూ, (1కొరి 14:14) మరియు ఆయనను ప్రేమించుచు, సంగీతం ద్వారా ఆయనను ఆరాధిస్తూ (2రాజు 3:15,16) దేవుని సన్నిధిలో మౌనంగా ఉంటాను. ఆయన జీవధార నేను అనుభవించునట్లు పరిశుద్ధాత్మ ప్రవాహమును నాలో కలిగియుంటాను (యోహా 7:37-39)

**<u>3) కారణము:</u>** నేను దేవునితో ఉన్న కారణం (యెష 1:18) పరిశుద్ధాత్ముడు మనలను నడిపించిన హేతువును బట్టి (ఉదా॥ ఆయనను ప్రవాహం నందు) "దేవా, ఇక్కడ చెప్పబడిన వచనం ద్వారా నీవు నాకు ఏమి చూపించారని ఇష్టపడుచున్నావు."

**<u>4) మాట్లాడుట మరియు ఊహించుట:</u>** నేను నా కన్నులను మూసికొని లేఖనములను, వ్యక్తిగతంగాను నాతో మృదువుగాను మాట్లాడుతున్న వాటిని బట్టి నేను ఎంతో సంతోషించుచున్నాను. నా హృదయ నేత్రముల ద్వారా లేఖనములను మరలా మరలా పలుకుట వలన చూడగలుగుతున్నాను.

**<u>5) దేవుని హృదయ అనుభూతి:</u>** పైన దృశ్యాన్ని చూస్తున్నప్పుడు "దేవా ఈ లేఖనము నీ హృదయాన్ని గురించి నాకు ఏమి బోధిస్తుందని" నేను అడిగాను. నేను దినచర్యలో ఆయన హృదయ అనుభూతిని పొందాను.

**<u>6) దేవుని స్వరము వినుట:</u>** ఈ లేఖన దృశ్యములను మనస్సులో ఉంచుకొన్నాను. "ప్రభువా ఈ లేఖనము ద్వారా నాతో మీరేమి మాట్లాడుతున్నారని "నేను అడుగుతున్నాను దేవునియొక్క ప్రవాహపు తలంపులు మరియు దృశ్యాల ప్రవాహము మరియు నా దినచర్యలలో నేను వాటిని వ్రాసుకొనియున్నాను.

**<u>7) కార్యము చేయుట:</u>** నేను ఈ ప్రత్యక్షతను అంగీకరించుచున్నాను. దీనికి వ్యతిరేకంగా ఉన్న ప్రతి పాపము గూర్చియైన నేను పశ్చాత్తాపపడుచూ మరియు రోదిస్తూ దీనికి జరిగించుటకు నేను నిలువబడగలుగుతున్నాను. తరువాత నేను మాట్లాడి దానిని ఆచరించుటకు ఉన్నాను.

**ఆయన త్రోవలో మనతో మాటలాడుచు లేఖనములను మనకు బోధించుచున్నప్పుడు మన హృదయములు మనలో మండుచుండలేదా (లూకా 24:32)**

**మనము చూచినట్లు మార్చబడుచున్నాము మరియు యేసుక్రీస్తు మనకొరకు చేసిన దానిని చూచును( 2కొరి 3:18)**